RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 134 | మంగళవారం 22 సెప్టెంబర్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00

హౌతీలపై దాడికి అమెరికా రెడీ..

చివరి నిమిషంలో ట్రంప్ యూటర్న్..

యెమెన్‌కు చెందిన హౌతీల దాడులతో సౌదీ అరేబియా ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సహాయం కోరారు. హౌతీలపై సైనిక చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ట్రంప్ కూడా అంగీకరించారు. బాంబులు కూడా లోడ్ చేసి సిద్ధంగా ఉన్న సమయంలో ట్రంప్ మనసు మార్చుకున్నట్టు సమాచారం. సౌదీకి, అంతర్జాతీయ నౌకాయానానికి సమస్యగా మారింది. 2

కేసీఆర్ చారిత్రక

నిర్లక్ష్యంతోనే నీటి ఎద్దడి

కేసీఆర్ హయాంలో ఆంధ్ర ప్రాజెక్టులకు మేలు

వైఎస్సార్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపాటు

జూరాల వద్ద రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్ల 5.50 లక్షల ఎకరాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన

గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యపూరిత విధానాల వల్లే నేడు రాష్ట్రంలో నీటి నిల్వలు తగ్గి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... కేసీఆర్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను కేవలం 30 శాతానికే పరిమితం చేసి ఆంధ్రా ప్రాజెక్టులకు లబ్ధి చేకూర్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పోరాడి ఆ వాటాను 43 శాతానికి పెంచుకున్నామని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన కల్వకుర్తి, భీమా, నెట్టంపాడు ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే పాలమూరు తీవ్రంగా నష్టపోయిందన్నారు.

వందేమాతరంపై కర్ణాటక

అసెంబ్లీలో మళ్లీ రగడ

2

ఢిల్లీ సెషన్స్ కోర్టులో

సోనియా గాంధీకి చుక్కెదురు

ఇంటర్నెట్ డెస్క్:

ఢిల్లీ సెషన్స్ కోర్టులో సోనియా గాంధీకి చుక్కెదురైంది. ఆమె ఓటరు నమోదు వివాదంలో ఢిల్లీ సెషన్స్ కోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పౌరసత్వానికి ముందే ఓటరు జాబితాలో ఆమె పేరు ఉందన్న ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ తిరస్కరణ ఉత్తర్వులను రద్దు చేసింది.

హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై

నిమజ్జనాన్ని నిషేధించడం దారుణం: బండి సంజయ్

హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై నిమజ్జనాన్ని నిషేధించడం దారుణమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధుల అరెస్ట్ దుర్మార్గమని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈరోజు (సోమవారం) హైదరాబాద్‌లో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులను అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు. 2

2

దానం నాగేందర్ అనర్హత

పిటిషన్‌పై బుధవారం సుప్రీంలో విచారణ

జూరాల ఆయకట్టు రైతాంగానికి

నీటిని విడుదల చేయాలి: డీకే అరుణ

కాంగ్రెస్ ప్రభుత్వంపై మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. జూరాల ఆయకట్టు రైతాంగానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు(సోమవారం) మాట్లాడుతూ.. ప్రస్తుతం రైతాంగం నీటి కోసం అల్లాడుతుంటే.. ఎండాకాలం బూచి చూపడం సమంజసం కాదని మండిపడ్డారు. జూరాలలో ఇప్పటికీ నీరు సమృద్ధి గానే ఉందని తెలిపారు. 2

ప్రజా ఉద్యమాల్లో కొండా

లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిది: కేటీఆర్

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజా ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిదని కొనియాడారు. కొండా బాపూజీ ఇంట్లోనే టీఆర్ఎస్ పుట్టిందని గుర్తుచేశారు. 2

పదేళ్ల పాలనలో కేసీఆర్

కుటుంబం అడ్డగోలుగా దోచుకుంది: రమ్యా రావు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తూ ప్రజల మద్దతు పొందుతుంటే 22ఏ అంటూ రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్‌పై టీపీసీసీ సీనియర్ నేత రమ్యారావు మండిపడ్డారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం అడ్డగోలుగా దోచుకుందని విమర్శించారు. సోమవారం గాంధీ భవన్‌లో మీడియాతో ఆమె మాట్లాడారు. 'మాకు వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ అంటున్నారు. ఎకరాలలో మా భూమి ఎక్కడ ఉంది? నేను, కవిత ఇద్దరం ఇంటి వాళ్లం.

2

అన్వేషనేత్రం

హౌతీలపై దాడికి అమెరికా రెడీ.. చివరి నిమిషంలో ట్రంప్ యూటర్న్..

ఇంటర్నెట్ డెస్క్:

యెమెన్‌కు చెందిన హౌతీల దాడులతో సౌదీ అరేబియా ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సహాయం కోరారు. హౌతీలపై సైనిక చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ట్రంప్ కూడా అంగీకరించారు. బాంబులు కూడా లోడ్ చేసి సిద్ధంగా ఉన్న సమయంలో ట్రంప్ మనసు మార్చుకున్నట్టు సమాచారం. హౌతీ బలగాలు యెమెన్‌లోని ఎర్ర సముద్ర తీర ప్రాంతాల్లో, ముఖ్యంగా బాబ్ అల్-మందబ్ జలసంధి సమీపంలో ఆధిపత్యం సాధించడంతో సౌదీకి, అంతర్జాతీయ నౌకాయానానికి సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో ట్రంప్‌తో ఎంబీఎస్ ఫోన్‌లో మాట్లాడి, హౌతీలపై ప్రత్యక్ష సైనిక చర్య తీసుకోవాలని కోరినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. అంతకుముందు కూడా ఎంబీఎస్ ట్రంప్‌తో ఈ అంశంపై మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. దీంతో ట్రంప్ హౌతీలపై దాడులకు సిద్ధమయ్యారు.ట్రంప్ ఆదేశాల తర్వాత అమెరికా సైనిక కమాండర్లు హౌతీ స్థావరాలకు సంబంధించిన లక్ష్యాలను ఖరారు చేశారు. దాడులకు ఎంపిక చేసిన అమెరికా యుద్ధ విమానాలకు బాంబులను కూడా లోడ్ చేశారు. దాడులకు దాదాపు సిద్ధంగా ఉన్న సమయంలో ట్రంప్ మరోసారి తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. దాడులు వద్దని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం హౌతీలపై వైమానిక దాడులు ఉండవని అమెరికా అధికారులు తెలిపారు. ట్రంప్ నిర్ణయం వెనుక పలు అంశాలు ఉన్నట్లు సమాచారం. అమెరికా ఇప్పటికే ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధంలో నిమగ్నమై ఉంది. ఈ సమయంలో యెమెన్‌లో హౌతీలపై మరో సైనిక చర్య వల్ల అమెరికా బలగాలపై అదనపు భారం పడే అవకాశం ఉంది. అలాగే సౌదీ అరేబియా తరఫున హౌతీలపై నేరుగా యుద్ధంలోకి దిగడాన్ని అమెరికా అధ్యక్షుడి సన్నిహితులు వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. దీంతో హౌతీలపై సైనిక చర్యలకు ట్రంప్ ప్రస్తుతానికి వెనకడుగు వేసినట్టు సమాచారం. అయితే ఈ నిర్ణయం శాశ్వతమా లేదా తాత్కాలికమా అన్నది స్పష్టంగా లేదు.

వందేమాతరంపై కర్ణాటక అసెంబ్లీలో మళ్లీ రగడ

ఇంటర్‌నెట్ డెస్క్:

వందేమాతరంపై కర్ణాటక అసెంబ్లీ, విధానసభలో సోమవారం కాసేపు రచ్చ జరిగింది. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, పశ్చిమ కనుమలకు సంబంధించి కస్తూరిరంగన్ రిపోర్టుపై చర్చించడానికి కర్ణాటక ప్రభుత్వం మూడు రోజుల పాటు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తోంది. సోమవారం అసెంబ్లీ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. కార్యకలాపాలు ప్రారంభం కావడానికి ముందు నాయకులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అయితే, రెండు చరణాల తర్వాత కాంగ్రెస్ నేతలు పాడడం ఆపేశారు. కానీ, బీజేపీ నేతలు మాత్రం మొత్తం చరణాలు పాడారు. కాంగ్రెస్ నాయకులు రెండు చరణాలే పాడడంతో బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును ఎండగట్టారు. తర్వాత వివిధ ప్రముఖులకు స్పీకర్ జీఎస్ పాటిల్ సంతాపం తెలిపారు. గత నెల 27న కన్నుమూసిన ఎమ్మెల్యే ఆర్‌బీ శిరియణ్ణవర్‌కు ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నివాళి అర్పించారు.

విధానసభలోనూ అదే సీన్

విధానసభలోనూ వందేమాతరంపై అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇక్కడ కూడా అధికార పార్టీ నేతలు వందేమాతరంలోని రెండు చరణాలే పాడగా.. ప్రతిపక్ష బీజేపీ నేతలు మొత్తం చరణాలు ఆలపించారు. అధికార పార్టీ నేతలు రెండు చరణాలే పాడడంపై బీజేపీ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండలి చైర్మన్ సలీం అహ్మద్.. రాజ్యాంగ పీఠికను చదువుతుండగానే బీజేపీ నేతలు మిగతా చరణాలను పూర్తిగా పాడారు. పూర్తి గేయాన్ని ప్లే చేయనందుకు ప్రభుత్వంపై బీజేపీ నేతలు విమర్శలు చేశారు. కాగా.. తన అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరంలోని మొదటి రెండు చరణాలనే పాడాలని కర్ణాటక ప్రభుత్వం ఇటీవలే ఆదేశాలు జారీ చేసింది.

హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనాన్ని నిషేధించడం దారుణం: బండి సంజయ్

హైదరాబాద్,

హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై నిమజ్జనాన్ని నిషేధించడం దారుణమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధుల అరెస్ట్ దుర్మార్గమని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈరోజు (సోమవారం) హైదరాబాద్‌లో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులను అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు.ప్రతి ఏడాది ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని బండి సంజయ్ తెలిపారు. ఈసారి కూడా ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనానికి అనుమతించాల్సిందేనని స్పష్టం చేశారు. భాగ్యనగర్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శశిధర్‌తో పాటు అరెస్ట్ చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

కేసీఆర్ చారిత్రక నిర్లక్ష్యంతోనే నీటి ఎద్దడి: జూపల్లి కృష్ణారావు

కేసీఆర్ హయాంలో ఆంధ్ర ప్రాజెక్టులకు మేలు
వైఎస్సార్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపాటు
జూరాల వద్ద రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్ల 5.50 లక్షల ఎకరాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన

అన్వేషనేత్రం ప్రతినిధి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యపూరిత విధానాల వల్లే నేడు రాష్ట్రంలో నీటి నిల్వలు తగ్గి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... కేసీఆర్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను కేవలం 30 శాతానికే పరిమితం చేసి ఆంధ్రా ప్రాజెక్టులకు లబ్ధి చేకూర్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పోరాడి ఆ వాటాను 43 శాతానికి పెంచుకున్నామని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన కల్వకుర్తి, భీమా, నెట్టంపాడు ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే పాలమూరు తీవ్రంగా నష్టపోయిందన్నారు.రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసిన కేసీఆర్ పాలమూరు జిల్లాలో రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. గట్టు వద్ద 20 టీఎంసీల రిజర్వాయర్ కడతానని చెప్పిన కేసీఆర్ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. జూరాల వద్ద అదనపు రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్లే ఈనాడు 5.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఈ నీటి ఎద్దడిని నివారించేందుకు 15 టీఎంసీల గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి జీవో జారీ చేయడమే కాకుండా, రికార్డు స్థాయిలో 19,543 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుంటూ సరఫరా వ్యవస్థను కాపాడుతోందని వెల్లడించారు. ఎల్ నినో కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి రూ.20 వేల కోట్ల నిధులు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావడంలో విఫలమైన బీఆర్ఎస్, బీజేపీ నేతలు కేవలం శవాలపై పేలాలు ఏరుకునే రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

జూరాల ఆయకట్టు రైతాంగానికి నీటిని విడుదల చేయాలి: డీకే అరుణ

మహబూబ్ నగర్,

కాంగ్రెస్ ప్రభుత్వంపై మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. జూరాల ఆయకట్టు రైతాంగానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు(సోమవారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ప్రస్తుతం రైతాంగం నీటి కోసం అల్లాడుతుంటే.. ఎండాకాలం బూచి చూపడం సమంజసం కాదని మండిపడ్డారు. జూరాలలో ఇప్పటికీ నీరు సమృద్ధి గానే ఉందని తెలిపారు. ఎండా కాలానికి ఇక్కట్లు వస్తే.. ఎగువన కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని.. అప్పుడు నీటిని విడుదల చేయించుకోవచ్చని సలహా ఇచ్చారు. ప్రస్తుతం కృష్ణా నదికి ఇంకా వరద వచ్చే అవకాశం కూడా ఉందన్నారు. రైతులు కూడా నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రైతుల ఆందోళనకు అండగా నిలుస్తామని ఎంపీ డీకే అరుణ స్పష్టం చేశారు. నిన్న(ఆదివారం) జూరాల ప్రాజెక్ట్ కింద కాలువలకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూరాల డ్యాం గద్వాల-ఆత్మకూరు రహదారిపై, కర్నూల్-గద్వాల రహదారిపై, కలెక్టరేట్ ముందు రైతులు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. రైతుల ఆందోళనకు బీజేపీ నేతలు మద్దతు తెలియజేశారు. అంతేకాకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎంపీ డీకే అరుణ ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. జూరాల ఆయకట్టు రైతాంగానికి సాగునీటిని విడుదల చేయాలని.. సాగు చేసిన పంటలను కాపాడాలని వినతి చేశారు.

ప్రజా ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిది: కేటీఆర్

హైదరాబాద్,

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజా ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిదని కొనియాడారు. కొండా బాపూజీ ఇంట్లోనే టీఆర్ఎస్ పుట్టిందని గుర్తుచేశారు. ఉద్యమాలే ఊపిరిగా... పోరాటాలే పరమావధిగా బ్రతికిన ధీశాలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమం నుంచి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు.. ప్రజా ఉద్యమాల్లో ఆయన పాత్ర మరువలేనిదన్నారు.కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఇంట్లోనే పుట్టిందని.. జలదృశ్యం సాక్షిగా మలిదశ తెలంగాణ ఉద్యమానికి బీజం పడిందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర సాధన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం ట్యాంక్ బండ్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని... వారి పేరును హార్టికల్చరల్ యూనివర్సిటీకి పెట్టుకుని గౌరవించిందన్నారు. నేడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అంటూ ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.

వినాయక మండపాల్లో ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక పూజలు

దేవరకొండ, అన్వేషనేత్రం :

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా దేవరకొండ పట్టణంలోని వివిధ వార్డుల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని 5వ వార్డు, 18వ వార్డులతో పాటు 20వ వార్డులో కొలువుదీరిన శ్రీ వినాయకుడిని దర్శించుకుని భక్తులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయా మండపాల వద్ద నిర్వహించిన ఉత్సవ కార్యక్రమాల్లో భక్తులతో కలిసి పాల్గొన్నారు.చివరగా మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు 20వ

వార్డులో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మండపం ఎదుట నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని భక్తుల్లో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, వినాయక చవితి పండుగను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో,సోదరభావంతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. విఘ్నాలను తొలగించే శ్రీ గణేశుని



ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు,స్థానిక కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

జూరాలలో 9 టీఎంసీల నీళ్లు.. రైతులకు ఎందుకివ్వరు? నిరంజన్ రెడ్డి ఫైర్

వనపర్తి జిల్లా,

జూరాల ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్‌కు తాగు, సాగునీటి అవసరాలపై అవగాహన లేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. ఈరోజు(సోమవారం) మీడియాతో మాట్లాడుతూ.. జూరాల ప్రాజెక్టులో ప్రస్తుతం 9 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయన్నారు. తాగునీటి అవసరాలకు 1.05 టీఎంసీల నీళ్లు మాత్రమే అవసరమని చెప్పుకొచ్చారు. స్థానిక నాయకులకు అవగాహన లేకుండా తొమ్మిది ఎవీజల నీటి నిల్వ ఉంచి.. రైతుల సాగుకు నీళ్లు ఇవ్వకపోవడం దారుణమని మండిపడ్డారు. సాగునీటి అవసరాలకు ఆరు టీఎంసీల నీటిని ఉపయోగించుకోవచ్చని సూచించారు. తాగునీటి అవసరాలకు నీళ్లు లేకపోతే కర్ణాటకలో 150 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని.. అక్కడి ప్రభుత్వాన్ని అడిగి తీసుకునే వెసులుబాటు ఉందని వెల్లడించారు.ఎమ్మెల్యేలకు, మంత్రులకు సాగునీటిపై కనీసం అవగాహన లేదని నిరంజన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌కు పేరొస్తుందనే కక్షతో రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం పగ తీర్చుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచినీటి వంక పెట్టి సాగునీరు ఇవ్వకుండా దొంగ డ్రామాలాడుతున్నారని ఫైర్ అయ్యారు. 'నీటి లెక్కల విషయంలో రైతులను తప్పుదోవ పట్టిస్తున్నట్టుగా ఉంటే.. నన్ను జైలుకు పంపండి. లేదంటే మీరు ముక్కు నేలకు రాసి చంపలేసుకుని రైతులకు సాగునీటిని ఇవ్వండి' అని డిమాండ్ చేశారు.నీటి వాటాలను తేల్చాల్సిన కేంద్ర ప్రభుత్వం.. పక్క రాష్ట్రాల నేతలతో కుమ్మక్కై తెలంగాణకు తీరని అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు.. పోలీసులను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నాయకులను ఇబ్బంది పెడుతున్నారని.. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని వార్నింగ్ ఇచ్చారు. జూరాలలో నీళ్లు ఉన్నాయని.. రైతులకు సాగు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'పంటలు ఎండిపోతే.. మీ రాజకీయ భవిష్యత్తు ఎండిపోతుంది. రైతుల ఉసురు తగులుతుంది' అంటూ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు ఉద్యమిస్తాం

మాదిగ జర్నలిస్టుకు ఎస్సీ కమిషన్ లో ప్రాతినిధ్యం కల్పించాలి.

తెలంగాణ మాదిగ జర్నలిస్ట ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ.

హైదరాబాద్, సెప్టెంబర్ 20.

తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ అన్నారు. ఆదివారం హైదరాబాద్ కోఠి లోని బీసీ సాధికారిక భవన్లో జరిగిన రాష్ట్ర నూతన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు, ఇంటి స్థలాలు వెంటనే మంజూరు చేయాలన్నారు.మాదిగ జర్నలిస్టుకు ఎస్సీ కమిషన్ లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా వత్తుల రఘుపతి, గౌరవ సలహాదారులుగా పాల్వాయి బాలయ్య, జీలకర్ర కృష్ణకర్, ప్రేమ్ కుమార్,తిరుపతి, సుంచు లింగయ్య, రాష్ట్ర అధ్యక్షులుగా బూరుగుల నాగేందర్, ప్రధాన కార్యదర్శిగా బొల్లెపాక రాజేష్, అధికార ప్రతినిదిగా పంగిడి చెరువు వెంకటేష్, కోశాధికారిగా సదానందం, ఉపాధ్యక్షులుగా పానుగంటి సురేందర్, సుక్క అశోక్, అంకగళ్ల కరుణాకర్, పెండ్యాల సుమన్, దుబ్బ నాగేష్,కాటేపాక హుస్సేన్, పెద్దింటి శ్రీనివాస్, కడియం నాగయ్య, కార్యదర్శులుగా సర్వని శ్రీనివాస్, ఒగ్గు సోమయ్య, ఏర్పుల మహేష్, గంట వెంకన్న, నాగేశ్వరరావు, కుమ్మరి ముఖేష్, చల్మెడ అనిల్, అడిగమోహన్, శ్రీమన్నారాయణ, గూడూరు కరుణాకర్,బిక్షపతి కార్యవర్గ సభ్యులుగా కేశపాగ శ్రీను, వంగాల అవినాష్, జయరాజు, మంచాల అనిల్, మహారాయుడు, పూర్ణచందర్, జింక శ్రీధర్, బొల్లె రాజన్న, చదలవాడ సూరి, గోవిందు, గంగరాజు తదితరులు ఎన్నుకున్నారు.

హృదయపూర్వక అభినందనలు ??

నల్గొండ జిల్లా సర్పంచ్‌ల కోరం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన
మలే అరుణ సత్యనారాయణ రెడ్డి గారికి
ఈ సందర్భంగా మీకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు అభినందనలు ??
గ్రామీణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం మీ సేవలు మరింత విస్తరించాలని,
మీ నాయకత్వంలో నల్గొండ జిల్లా సర్పంచ్‌లకు మరింత బలం చేకూరాలని ఆకాంక్షిస్తూ...
మీకు ఈ పదవి మరింత గౌరవం, బాధ్యత మరియు విజయాలను అందించాలని కోరుకుంటున్నాము.
?? హృదయపూర్వక అభినందనలు ??
ఇట్లు
పులిమామిడి గ్రామ పంచాయతీ సర్పంచ్ మలే అరుణ సత్యనారాయణ రెడ్డి గారు

ఈరోజు21/9/2026 ఎస్సీ డిపార్ట్మెంట్ కమిటీ విషయంలో రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గారి ఆదేశాల మేరకు కమిటీ ఎస్సీ సెల్ జిల్లా కమిటీలో 30 తారీఖు లోపు పూర్తి చేయాలని చాలా సీరియస్ గా చెప్పడం జరిగింది నేను ఇవాళ జిల్లా కమిటీతో బంజర హిల్స్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది రెండు రోజుల్లో ఎల్కతుర్తి భీమదేవరపల్లి వాళ్ళ పిఏకు మండల అధ్యక్షులకు చెప్పడం జరిగింది
ఈ కార్యక్రమంలో గౌరవనీయులైన పెద్దలు ఓడితల ప్రణవ్ హుజురాబాద్ కాంటెస్ట్ ఎమ్మెల్యే మరియు కొత్త జేమ్స్ తప్పెట్ల రాజు మంద హరీష్
ఆరూరి సాంబయ్య హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎఢిపార్ట్మెంట్ చైర్మన్

సహకార సంఘం నూతన చైర్మన్, డైరెక్టర్లకు శుభాకాంక్షలు వెల్లువ

ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్, అన్వేషనేత్రం సెప్టెంబర్ 21 :

నకిరేకల్ పట్టణంలోని చేనేత సహకార సంఘం నూతన చైర్మన్‌గా ఎన్నికైన బల్నే వెంకన్న ని, డైరెక్టర్లను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చేనేత రంగం అభివృద్ధికి, చేనేత కార్మికుల సంక్షేమానికి సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్లు సంఘం అభివృద్ధికి కృషి చేయాలని, చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

రామలింగయ్యను పరామర్శ -ఆర్థిక సహాయం అందజేత

ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కెట్‌పల్లి,అన్వేషనేత్రం సెప్టెంబర్ 21:

ప్రమాదంలో గాయపడిన మైల రామలింగయ్యను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే వేముల వీరేశం.నార్కెట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లంల గ్రామానికి చెందిన మైల రామలింగయ్య ప్రమాదవశాత్తు కాలు ఫ్రాక్చర్ కావడంతో విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు.వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం వారికి ఆర్థిక సహాయం అందజేసి అండగా ఉంటామని భరోసా కల్పించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

బి ఎస్ ఎఫ్ రెండు దశాబ్దాల ఉత్సవాలను విజయవంతం చేయండి :డాక్టర్ పిడమర్తి రవి

సెప్టెంబర్ 28న బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రెండు దశాబ్దాల ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు. బి ఎస్ ఎఫ్ రెండు దశాబ్దాల ఉత్సవాల కరపత్రాన్ని ఈరోజు ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో విడుదల చేశారు అనంతరం మాట్లాడుతూ ఎన్నో చరిత్ర ఆత్మక సంఘటనలకు

సామాజిక ఉద్యమాలకు నిలయమైన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో 2006 సెప్టెంబర్ 28న బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ స్థాపించానని నేటితో 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రెండు దశాబ్దాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర కమిటీకి విజ్ఞప్తి చేశారు. బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ కార్యక్రమాలు అంటే ఎప్పటికీ ఇష్టమని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ స్థాపించి ఎంతోమంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రవర్ణంలోని పేద విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీలో అండగా ఉన్నామని ఆనాటి జ్ఞాపకాలు పదిలంగా ఉన్నాయని అన్నారు. రానున్న రోజుల్లో నీలి జెండాకు కాషాయం జెండాకు మాత్రమే పోటీ ఉంటుందని ఉన్నారు. బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్" మాట్లాడుతూ సెప్టెంబర్ 28న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణంలో ఉదయం 10 గంటలకు జెండా ఆవిష్కరణ ఉంటుందని కథనంతరం సమావేశం ఉంటుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బిఎస్ఎఫ్ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి గారు హాజరవుతారని వారితో పాటు విశిష్ట అతిథులు బిసి లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు చెరుకు మనికంట, గిరిజన జేఏసీ చైర్మన్ రాజేష్ నాయక్ హాజరవుతారని"అన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు కందుల శ్రీను, డాక్టర్ గుంటి ప్రభాకర్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎండి రహీం, ఓ యూ జేఏసీ నాయకులు డాక్టర్ అందే కృష్ణ, గడ్డం శ్రీరామ్,జోగు గణేష్,దీూఖీ ఓయూ ఉపాధ్యక్షులు ఆరె కంటి శ్రీకాంత్,శేఖర్, సతీష్, గాంధీ,

అన్నదానం మహాదానం

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్,అన్వేషనేత్రం :

నకిరేకల్ పట్టణంలోని గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నకిరేకల్ పట్టణంలోని మార్కెట్ రోడ్డు, చీమలగడ్డ,12వ వార్డు, విద్యానగర్ ప్రాంతాల్లో ప్రతిష్టించిన వినాయక మండపాల వద్ద ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల

వీరేశం స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయా మండపాల వద్ద అన్నప్రసాద వితరణ కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు, యువజన నాయకులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

డిజిటల్ చీకట్లలో చిన్నారులకు ఆశాదీపం



డిజిటల్ విప్లవంలో భాగమైన సోషల్ మీడియా మానవ సంబంధాలను, సమాచార మార్పిడిని వేగవంతం చేసినప్పటికీ, దాని వెనుక దాగి ఉన్న చేదు నిజం నేడు యావత్ సమాజాన్ని తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. ముఖ్యంగా నిరపరాధులైన చిన్నారులపై జరుగుతున్న ఆన్‌లైన్ లైంగిక వేధింపులు, వారి అశ్లీల దృశ్యాల ప్రసారం నైతిక సరిహద్దులన్నింటినీ తుడిచిపెట్టేస్తున్న దారుణమైన నేరం. ఈ నేపథ్యంలోనే చిన్నారులపై లైంగిక వేధింపులకు సంబంధించిన సమాచారాన్ని ఇకపై నేరుగా భారతీయ దర్యాప్తు సంస్థలకే అందజేస్తామని సోషల్ మీడియా దిగ్గజం 'మెటా' తాజాగా అంగీకరించడం ఆహ్వానించదగిన పరిణామం. కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చి, చట్టపరమైన బాధ్యతను గుర్తుచేసిన తర్వాతే ఈ నిర్ణయం వెలువడింది. ఇప్పటివరకు ఇలాంటి దురాగతాలకు సంబంధించిన సమాచారం అమెరికాకు చెందిన 'నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లాయిటెడ్ చిల్డ్రన్' (ఎన్‌సిఎంఇసి) ద్వారా చుట్టూ తిరిగి భారతీయ ఏజెన్సీలకు చేరేది. ఆ సుదీర్ఘమైన ప్రక్రియలో ఎంతో కీలకమైన సమయం వృథా కావడంతోపాటు బాధితులకు తక్షణ న్యాయం అందించడం లేదా నేరస్థులను సకాలంలో పట్టుకోవడం కష్టంగా మారేది. ఆ మధ్యవర్తిత్వపు అడ్డంకులను తొలగించి, మెటా నేరుగా భారత దర్యాప్తు సంస్థలకే నివేదించడానికి ముందుకు రావడం అనేది సైబర్ భద్రతా వ్యవస్థలో ఒక రకమైన పురోగతి అని చెప్పవచ్చు. డిజిటల్ ప్రపంచంలో మురిసిపోతున్న మన పిల్లలను సంపూర్ణంగా కాపాడేస్తుందని అనుకోవడం అమాయకత్వమే అవుతుంది. దర్యాప్తు సంస్థలకు సమాచారం ఇస్తామని చెప్పడం మొదటి అడుగు మాత్రమేనని కేంద్ర ప్రభుత్వ వర్గాలు సైతం స్పష్టం చేయడం వెనుక ఉన్న తీవ్రతను మనం అర్థం చేసుకోవాలి. మన దేశంలో ఇంటర్నెట్ చౌకగా మారడం, ప్రతి ఇంటా స్మార్ట్‌ఫోన్ల వినియోగం విపరీతంగా పెరగడంతో డిజిటల్ పరిజ్ఞానం లేని చిన్న పిల్లలు కూడా సులభంగానే ఈ డిజిటల్ ప్రపంచంలో చిక్కుకుంటున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని వికృత మనస్తత్వం కలిగిన నేరగాళ్లు, గ్యాంగ్‌లు పిన్న వయస్కులను టార్గెట్ చేస్తున్నారు. ముసుగులు మారాలి ూాంజవతీఅంవఎవత్ డీప్‌ఫేక్ సాంకేతికత, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) సాధనాలు విస్తృతమయ్యాక లైంగిక వేధింపుల స్వరూపం మరింత ప్రమాదకరంగా మారింది. నిజమైన చిత్రాలను వికృతంగా మార్చడం నుంచి, నకిలీ ప్రొఫైళ్లతో పిల్లలను బురిడీ కొట్టించే వరకు సైబర్ నేరగాళ్లు ఆధునిక సాంకేతికతను ఆయుధంగా మలుచుకుంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మెటా వంటి ప్రపంచ స్థాయి దిగ్గజాలు కేవలం చట్టపరమైన నోటీసులు వచ్చినప్పుడో, లేదా ప్రభుత్వాల ఒత్తిడి పెరిగినప్పుడో మాత్రమే స్పందించడం కాకుండా, స్వచ్ఛందంగా తమ అల్గారిథమ్‌లను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. ఈ చట్టాన్ని చుట్టచుట్టి... సామాజిక మాధ్యమాల వ్యాపార నమూనా ప్రధానంగా లాభాపేక్షతో, కంటెంట్ వీక్షణల (వ్యూస్) ఆధారంగా నడుస్తుంది. నేరపూరిత లేదా వికృత కంటెంట్ వ్యాప్తి చెందకుండా ఆపే ప్రక్రియలో ఈ ప్లాట్‌ఫామ్‌ల బాధ్యతారహిత వైఖరి గతంలో అనేకసార్లు బహిర్గతమైంది. ప్లాట్‌ఫామ్‌లలోని అల్గారిథమ్‌లు వినియోగదారులను నిమిషాల తరబడి తమ వైపు తిప్పుకోవడానికే ప్రాధాన్యత ఇస్తాయి తప్ప, పిల్లల భద్రతకు సంబంధించి పటిష్టమైన ఫిల్టర్లను స్వతంత్రంగా నిర్మించడంలో తరచుగా విఫలమవుతున్నాయి. ఒకపక్క లాభాలను కోట్లలో కొల్లగొడుతూ, మరోపక్క సామాజిక బాధ్యతను విస్మరించడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదనే సంకేతాన్ని భారత ప్రభుత్వం స్పష్టంగా పంపడం అభినందనీయం. భారతీయ చట్టాలకు లోబడి నడుచుకోవడం, ఇక్కడి కంటెంట్ నియంత్రణ వ్యవస్థలను పారదర్శకంగా ఉంచడం వంటి విషయాల్లో గ్లోబల్ టెక్ సంస్థలు కఠినమైన నిబంధనలను ఎదుర్కోవాల్సిందే. లీగల్ నోటీసులకు స్పందిస్తూ మెటా తీసుకున్న ఈ నిర్ణయం ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు కూడా ఒక హెచ్చరికలా పనిచేయాలి. మరిన్ని కనుగొనండి ఆంధ్రప్రదేశ్ వార్తలు తాజా వార్తలు సేవ కెరీర్ గైడెన్స్ కానీ కేవలం సమాచార మార్పిడితోనే నేరాలు ఆగిపోవు. మెటా సమాచారం ఇచ్చినా, దాన్ని స్వీకరించి అంతే వేగంగా చర్యలు తీసుకోగల సాంకేతిక, చట్టపరమైన సన్నద్ధత మన దర్యాప్తు సంస్థలకు ఉందా అన్నది ఇక్కడ కీలకమైన ప్రశ్న. మన సైబర్ క్రైమ్ విభాగాలకు అత్యాధునిక సాంకేతిక శిక్షణ, మౌలిక వసతులు, తగినంత సిబ్బందిని కేటాయించకపోతే, లభించిన సమాచారం మూలనపడే ప్రమాదం ఉంది. నేరం జరిగిన వెంటనే బాధితుడికి రక్షణ కల్పించడం, నేరస్థుడిని చట్టం ముందు నిలబెట్టడం, ఆ నివేదిత దృశ్యాలను ఇంటర్నెట్ నుంచి పూర్తిగా తుడిచిపెట్టడం అత్యంత త్వరితగతిన జరగాలి. దీనితోపాటు, డిజిటల్ సమాజంలో తల్లిదండ్రులు, పాఠశాలల పాత్ర కూడా ఏమాత్రం తక్కువ కాదు. మరిన్ని కనుగొనండి వార్తల సబ్‌స్క్రిప్షన్ పొందండి తాజా వార్తలు సేవ క్యాలెండర్‌లు ఎంచుకోండి పిల్లలు ఇంటర్నెట్‌లో ఏం చూస్తున్నారు, ఎవరితో మాట్లాడుతున్నారు అనే అంశంపై నిరంతర పర్యవేక్షణ, అవగాహన ఉండాలి. విద్యాసంస్థల్లో సైబర్ సురక్షిత ప్రవర్తనపై బాలబాలికలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించాలి. సైబర్ భద్రత అనేది కేవలం ప్రభుత్వం లేదా టెక్ కంపెనీల బాధ్యత మాత్రమే కాదు, ఇది సామాజిక విధి. మెటా అంగీకారం అనేది ఆన్‌లైన్ నేరాలపై జరుగుతున్న సుదీర్ఘ పోరాటంలో ఒక ఆశాకిరణం మాత్రమే. భవిష్యత్తులో మన పిల్లలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన డిజిటల్ వాతావరణాన్ని అందించాలంటే చట్టాల కఠిన అమలు, టెక్నాలజీ నియంత్రణ, సామాజిక చైతన్యం త్రికరణ శుద్ధిగా ముందుకు సాగాల్సి ఉంది.

ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌లు నిషేధం

దుబాయ్:

యుఎఇ జాతీయ విమానయాన సంస్థ ఎమిరేట్స్ విమానాల్లో పవర్ బ్యాంక్‌ల వాడకాన్ని నిషేధించింది. ఈ నిర్ణయం అక్టోబర్ 1 నుండి అమల్లోకి వచ్చింది. కొత్త నిబంధన ప్రకారం, ప్రయాణీకులు తమ క్యాబిన్ బ్యాగేజీలో 100 వాట్-అవర్స్ కంటే తక్కువ సామర్థ్యం గల పవర్ బ్యాంక్‌ను తీసుకెళ్లవచ్చు. కానీ పవర్ బ్యాంక్‌ను విమానం అంతటా ఉపయోగించకూడదు. స్మార్ట్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను ఛార్జ్ చేయడానికి లేదా విమానం సీటులోని విద్యుత్ సరఫరాను ఉపయోగించి పవర్ బ్యాంక్‌లను రీఛార్జ్ చేయడానికి పవర్ బ్యాంక్‌లను ఉపయోగించలేరు. ప్రమాదాలను తగ్గించడానికి, భద్రతను దృష్టిలో ఉంచుకోవడానికి ఈ చర్య తీసుకున్నట్లు ఎమిరేట్స్ అధికారులు తెలిపారు. అన్ని ఎమిరేట్స్ విమానాల్లో సీటులో ఛార్జింగ్ సౌకర్యాలు ఉన్నాయి. అయితే, ప్రయా

ణీకులు తమ ప్రయాణాన్ని ప్రారంభించే ముందు %-% ముఖ్యంగా సుదూర విమానాల్లో %-% తమ పరికరాలను పూర్తిగా ఛార్జ్ చేయాలని ఎమిరేట్స్ తెలిపింది. ప్రయాణీకుల చేతుల్లో ఉన్న అన్ని పవర్ బ్యాంక్‌లు సామర్థ్యం, రేటింగ్ సమాచారాన్ని కలిగి ఉండాలి. పవర్ బ్యాంక్‌లను విమానం యొక్క ఓవర్‌హెడ్ స్టోవేజ్ బిన్‌లో ఉంచకూడదని ఎమిరేట్స్ ఆంక్షలు జారీ చేసింది. వాటిని సీటు జేబులో లేదా వాటి ముందు సీటు కింద ఉన్న బ్యాగ్‌లో ఉంచాలి. చెక్డ్ లగేజీలో పవర్ బ్యాంకులు అనుమతించబడవు. పవర్ బ్యాంకులలో ఉపయోగించే లిథియం బ్యాటరీల వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి ఈ చర్య తీసుకోబడిందని వారు పేర్కొన్నారు.

యుద్ధ విమానాల తయారీ పోటీలో అదానీ, టాటా..

న్యూఢిల్లీ : ఐదో తరానికి చెందిన యుద్ధ విమానాలను తయారు చేసేందుకు ఏడు భారతీయ కంపెనీలు రక్షణ మంత్రిత్వ శాఖకు బిడ్లు సమర్పించాయి. అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ తరహా యుద్ధ విమానాలను దేశీయంగానే తయారు చేసుకుంటున్నాయి. వాటి సరసన చేరాలని నిర్ణయించుకున్న రక్షణ శాఖ దేశీయ కంపెనీల నుంచి బిడ్లను ఆహ్వానించింది. అత్యాధునిక మధ్య శ్రేణి యుద్ధ విమానాల (ఎఎంసిఎ) తయారీకి ప్రముఖ సంస్థలైన ఎల్ అండ్ టి, హాల్, అదానీ డిఫెన్స్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, కల్యాణ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ ముందుకు వచ్చాయి. 2030వ దశకం మధ్య నాటికి ఈ విమానాలు రక్షణ శాఖకు అందుతాయి.

తొలి ట్రిలియనీర్ దిశగా కుబేర ఎలాన్‌మస్క్ రికార్డు ..!

ఇంటర్నెట్ :

ఎలాన్‌మస్క్ రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ ప్రకారం %% ఎలాన్ మస్క్ చరిత్రలో తొలి వ్యక్తిగా 500 బిలియన్ డాలర్లకుపైగా సంపత్తి కలిగిన వ్యక్తిగా నిలిచారు. ఇది ప్రధానంగా టెస్లా షేర్ల విలువ పెరగడం, ఆయన ఇతర కంపెనీలు.. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, రాకెట్ కంపెనీ స్పేస్‌ఎక్స్.. విలువ పెరగడం వల్ల సాధ్యమైంది. బుధవారం మధ్యాహ్నం ఫోర్బ్స్ బిలియనేర్స్ జాబితాలో మస్క్ సంపత్తి 500.1 బిలియన్ డాలర్లుగా నమోదైంది. టెస్లా షేర్లు బుధవారం సుమారు 4 శాతం పెరిగి, మస్క్ సంపత్తిలో మరో 7 బిలియన్ డాలర్లు చేరువయ్యాయి. ఈ ఏడాదిలో టెస్లా షేర్లు 14 శాతం పైగా పెరిగాయి. సెప్టెంబర్ 15 నాటికి మస్క్ టెస్లాలో 12.4 శాతం వాటా కలిగి ఉన్నారు.

టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక

వాహన అమ్మకాలు తగ్గడం, లాభాల ఒత్తిళ్లు వంటి సమస్యలతో టెస్లా షేర్లు "ప్రధాన ఏడు టెక్ కంపెనీలు" టెక్ స్టాక్‌లలో తక్కువ పెరుగుదల చూపాయి. ఇటీవల మస్క్ సుమారు 1 బిలియన్ డాలర్లు విలువైన టెస్లా షేర్లు కొని, కంపెనీ భవిష్యత్తుపై విశ్వాసం చూపించారు. గత నెలలో టెస్లా బోర్డు మస్క్‌కి 1 ట్రిలియన్ డాలర్లు పరిహార ప్రణాళిక ప్రతిపాదించింది, అలాగే ఆయనకు ఎక్కువ వాటా ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంది. ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐ, స్పేస్‌ఎక్స్ కంపెనీల విలువ కూడా ఈ ఏడాదిలో పెరిగాయి. జూలైలో ఎక్స్ ఎఐ విలువ సుమారు 75 బిలియన్ డాలర్లుగా ఉంది. సిఎన్‌బిసి ప్రకారం %% ఎక్స్ ఎఐ 200 బిలియన్ విలువను సాధించడానికి ప్రయత్నిస్తోంది. కానీ మస్క్ ఆ సమయంలో ఇలాంటి ప్లాన్ లేదని చెప్పారు.రానున్న రోజుల్లో మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు టెస్లా ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. రానున్న రోజుల్లో రోబోట్యాక్సీ, ఏఐ మార్కెట్ విస్తరణ వంటి లక్ష్యాలను పెట్టింది. ఈ పనితీరు లక్ష్యాలను ఎలాన్‌మస్క్ సాధిస్తే ప్రతిపాదిత ప్రోత్సాహక ప్యాకేజీ కింద ఆయనకు భారీగా షేర్లు సమకూరనున్నాయి. దాదాపు 900 బిలియన్ డాలర్లు సమకూరనున్నట్లు అంచనా. దాంతో ఆయన సంపద విలువ ట్రిలియన్ డాలర్లు దాటిపోవచ్చని అంచనా. అయితే ప్రస్తుతం ఆయన కొన్ని సవాళ్లను ఎదుర్కొంటున్నారు. చైనాలోని బీవైడీ తదితర కంపెనీల నుంచి పోటీ కూడా పెరిగింది. జర్మనీలో కూడా అమ్మకాలు పడిపోయాయి. ఈయూ దేశాల్లోను ఇదే పరిస్థితి. భారీ విస్తరణ అంచనాలను వెల్లడించింది.

రెండవ అతి సంపన్నుడిగా లారీ ఎల్లిసన్

స్పేస్‌ఎక్స్ సుమారు 400 బిలియన్ డాలర్ల విలువతో ఇన్సైడర్ షేర్లు విక్రయించి నిధులు సమీకరించడానికి ప్రయత్నిస్తోందని జూలైలో బ్లూమ్బెర్గ్ తెలిపింది. ఈ కంపెనీల విలువ పెరగడం వల్ల మస్క్ సంపత్తి ఇప్పటివరకు రానంత ఎక్కువ స్థాయికి చేరింది. ఒరాకిల్ స్థాపకుడు లారీ ఎల్లిసన్ రెండవ అతి సంపన్నుడిగా, సుమారు 350.7 బిలియన్ డాలర్లు సంపత్తి కలిగి ఉన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

బిజినెస్..

గూగుల్‌లో 100 మంది ఉద్యోగులపై వేటు

గూగుల్ :

టెక్ దిగ్గజం గూగుల్ మరోసారి ఉద్యోగులపై వేటు వేసింది. క్లౌడ్ విభాగంలో డిజైన్ సంబంధిత రంగాల్లో పనిచేసే 100 మందిని ఈ వారం తొలగించినట్లు సీఎన్‌బీసీ వెల్లడించింది. వీరిలో క్వాంటిటేటివ్ యూజర్ ఎక్స్‌పీరియన్స్ రీసెర్చ్ బృందం, ప్లాట్‌ఫామ్ అండ్ సర్వీస్ ఎక్స్‌పీరియన్స్ టీం లో సభ్యులు అధికంగా ఉన్నారు.వీరు వినియోగదారుల తీరును డేటా, సర్వేలు, రీసెర్చ్ ఆధారంగా విశ్లేషించే రోల్స్‌లో పనిచేస్తున్నారు. వీరు ఇచ్చే సమాచారం ఆధారంగా గూగుల్ ప్రొడక్ట్‌లను డిజైన్ చేస్తుంది. దీంతోపాటు కొన్నిరకాల క్లౌడ్ డిజైన్ టీమ్‌లను సగానికి కుదించినట్లు తెలుస్తోంది. తాజాగా ఉద్యోగాలు కోల్పోయినవారిలో అత్యధికంగా అమెరికన్లే ఉన్నారు. ఇక మిగిలినవారిని ప్రత్యామ్నాయ పోస్టుల్లో నియమించింది. కృత్రిమ మేధలో కీలకంగా మారేందుకు గూగుల్ చేపట్టిన పున: వ్యవస్థీకరణలో భాగంగానే ఈ లేఆఫ్‌లు విధించారు. గత నెల జెమినీ, ఏఐ ఓవర్ వ్యూ విభాగాల్లో పనిచేస్తున్న 200 మందికి పైగా కాంట్రాక్ సిబ్బందిని గూగుల్ తొలగించింది. ఈ చర్యలతో ఆ సంస్థలోని చాలామంది సిబ్బందిలో ఉద్యోగ భద్రత, తక్కువ వేతనాలు వంటివాటిపై ఆందోళన చెందుతున్నారని వైర్డ్ సంస్థ కథనంలో పేర్కొంది. అయితే ఉద్యోగులు పని వాతావరణంపై మేనేజ్‌మెంట్‌ను ప్రశ్నించినందుకే ఈ చర్యలు తీసుకొన్నట్లు ప్రచారం కూడా జరిగింది. ఇక ఈ ఏడాది ప్రారంభంలో క్లౌడ్ విభాగంలో సిబ్బందిని గణనీయంగా తగ్గించింది. తమ వ్యాపారానికి కీలక విభాగాలకు దృష్టిసారించాల్సిన అవసరం ఉందని నాడు గూగుల్ పేర్కొంది. గ్లోబల్ బిజినెస్, ప్లాట్‌ఫామ్స్ అండ్ డివైజెస్ డివిజన్‌లో కూడా తన సిబ్బందిని తగ్గించుకుంది. ఇక 2025 ప్రారంభంలో మానవ వనరుల విభాగం, హార్డ్‌వేర్, సెర్చ్, యాడ్స్, మార్కెటింగ్, ఫైనాన్స్, కామర్స్ విభాగాల ఉద్యోగులకు వాలంటరీ ఎగ్జిట్ ప్యాకేజీని ప్రకటించింది.

మిడిల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి

గూగుల్ మేనేజ్‌మెంట్‌లోని వరుస క్రమాన్ని బాగా తగ్గిస్తోంది. మూడోవంతు మధ్యస్థాయి మేనేజర్లను తొలగించింది. చిన్న టీంలను పర్యవేక్షించేవారు ఈ జాబితాలో ఉన్నారు. నిర్ణయాలు వేగంగా తీసుకోవడం, కార్యకలాపాలను ఓ దారిలోకి తీసుకురావడానికి ఈ చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. 2024 డిసెంబర్ నాటికి లేఆఫ్‌ల తర్వాత 1,83,323 మంది ఉద్యోగులు ఈ సంస్థలో పనిచేస్తున్నారు.

గత నిర్లక్ష్యానికి ముగింపు.. ప్రజాపాలనలో అభివృద్ధికి పరుగులు.. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

అన్వేషనేత్రం, హైదరాబాద్:

కేసీఆర్ పాలనలో పదేళ్లు గడిచినా మదనాపురం, కౌకుంట్ల, మూసాపేట మండలాలకు అవసరమైన కార్యాలయ సముదాయాలు రాలేదు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో రూ.49 కోట్లతో కార్యాలయ సముదాయాల నిర్మాణానికి చర్యలు చేపట్టాం..దసరా నాటికి టెండర్లు పిలిచేలా ముందుకు సాగుతున్నాం.గత నిర్లక్ష్యానికి ముగింపు..
ప్రజాపాలనలో అభివృద్ధికి పరుగులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం అన్నారు.

లబ్ధిదారులకు ఇంటి పట్టాలు అందజేత

హైద్రాబాద్ అన్వేషనేత్రం:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశాల తో ఎల్.బి నగర్ నియోజకవర్గం ఇంచార్జి మధు యాస్కి సరూర్ నగర్ స్టేడియం లో నియోజకవర్గం కు సంబంధించిన జీవో 118 సమస్యను పరిష్కరించి వారికి లబ్ధి దారులకు శాశ్వత ఇళ్ల పట్టాల ధృవీకరణ పత్రాలు అందజేసిన కార్యక్రమం లో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యేలు రంగారెడ్డి,ఎమ్మెల్సీ లు పలు కార్పొరేషన్ చైర్మన్లు తదితర ముఖ్య నాయకులతో కలిసి పాల్గొన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి చింతల నిర్మల రెడ్డి.ఈ సందర్భంగా ఎన్నో ఏళ్ల కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి గారికి కాంగ్రెస్ పార్టీ కి కృతజ్ఞతలు తెలిపేరు..

మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

అఖిలభారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆత్మీయ అక్క గౌరవ శ్రీ ఆల్కాలంబ గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.. భవిషత్ లో మరెన్నో ఆనందకరమైన పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలి అని మనసారా కోరుకుంటూ.. ఇంక మరి ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకుంటున్నాను????????

మీ
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

దేవరకద్ర నియోజకవర్గం : బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేయలేని అభివృద్ధిని, వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో చేసి చూపించాం : దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి గారు.??

దేవరకద్ర నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన మరియు మదనపురం హై లెవెల్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఆర్ అండ్ బి శాఖ మంత్రివర్యులు శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రివర్యులు శ్రీ వాకిటి శ్రీహరి గారు, దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి (+వీ=) గారు.అనంతరం మదనపురం మండల మార్కెట్ యార్డ్ లో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్న నాయకులు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ గారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 1000 రోజుల కాలంలో దేవరకద్ర నియోజకవర్గానికి రూ.1,000 కోట్లకు పైగా నిధులు తీసుకువచ్చి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యే గారు వివరించారు.
ఇవేకాకుండా 2లక్షల రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం వంటి పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని చెప్పారు.
గత ప్రభుత్వం మదనపురం, కౌకుంట్ల, మూసాపేట్ లను నామమాత్రంగా మండలంగా ప్రకటించి నిర్లక్ష్యం చేసిందని, కనీసం ఈ మండలాలలో గత ప్రభుత్వం మండల కాంప్లెక్స్ లను కూడా గత ప్రభుత్వం నిర్మించలేదని ఎమ్మెల్యే గారు విమర్శించారు.
గత ప్రభుత్వ హయాంలో దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోలేదని, కనీసం నియోజకవర్గంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేయలేదని, దేవరకద్ర, కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రాల్లో హాస్పటల్ లను ఏర్పాటు చేయలేదని, రోడ్లు తదితర మౌలిక వసతుల అభివృద్ధిని

పట్టించుకోలేదని, పదేళ్లు అధికారంలో ఉండి మదనపురం బ్రిడ్జ్ నిర్మాణాన్ని పూర్తి చేయలేకపోయారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.
కొత్తకోట, మదనపురం, ఆత్మకూరు మండలాల ప్రజల రాకపోకలకు కీలకమైన ఈ బ్రిడ్జ నుు గత ప్రభుత్వం పూర్తి చేయకపోవడంతో గతంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారని ఆనాడు తాము బ్రిడ్జ ను నిర్మించాలని పోరాటం చేసిన గత ప్రభుత్వం స్పందించలేదని ఈ సందర్భంగా ఎమ్మెల్యే

గారు గుర్తుకు చేశారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే మదనపురం బ్రిడ్జ నిర్మాణం పై ప్రత్యేక దృష్టి సారించి, ఈ సమస్యను గౌరవ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి 6 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి బ్రిడ్జ అప్రోచ్ పనులను పూర్తి చేసి, నేడు బ్రిడ్జ ను ప్రారంభించామని తెలియజేశారు.
నిన్న కొల్లాపూర్ వచ్చి పేబ్బేర్ వద్ద కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ... మిస్టర్ కేటీఆర్ కురుమూర్తి స్వామి సాక్షిగా నేను చెప్తున్నా.. పదేళ్లైన మీరు అధికారంలోకి రారు అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
అదేవిధంగా ప్రస్తుతం వర్షపాతం తక్కువగా ఉండటంతో పాటు ఎల్ నినో ప్రభావంతో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వాతావరణం పరిస్థితులు మారినందువల్ల ఈ సెప్టెంబర్‌లో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరగడం వల్ల అక్కడక్కడ విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని, సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటోందన్నారు. రైతులు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని కోరారు.
ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రివర్యులు శ్రీ. కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జిఎంఆర్ గారు మండల కాంప్లెక్స్ లకు సంబంధించి చేసిన విజ్ఞప్తి మేరకు ఒక్కో మండల కాంప్లెక్స్ కు 16 కోట్ల 50 లక్షలు చొప్పున మూడు మండల కాంప్లెక్స్ లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు, అదేవిధంగా దేవరకద్ర మున్సిపల్ కార్యాలయానికి ఆర్ అండ్ బి స్థలాన్ని కేటాయిస్తున్నట్టు తెలియజేశారు.
అలాగే ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ జగన్ కు దాసోహమై కేసీఆర్ గారు తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టి రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు.
దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ గారు నిరంతరం ప్రజలకు కోసమే పరితపిస్తారని నియోజకవర్గంలో ఉంటే ప్రజల్లో హైదరాబాద్ లో ఉంటే సెక్రటేరియట్ లో ఉంటూ ప్రజల శ్రేయస్సు కోసమే పనిచేస్తున్నారని, ఎమ్మెల్యే జిఎంఆర్ గారిని చూస్తే, యవ్వన దశలో తాను మొదటిసారిగా ఎమ్మెల్యేగా పనిచేసిన రోజులు గుర్తుకొస్తున్నాయని, రాబోయే ఎలక్షన్లో 50,000 మెజార్టీతో ఎమ్మెల్యే జిఎంఆర్ గారిని గెలిపించాలని కోరారు.
తదనంతరం మంత్రి వర్యులు శ్రీ.వాకిటి శ్రీహరి గారు మాట్లాడుతూ మదనపురం బ్రిడ్జ నిర్మాణం వల్ల దేవరకద్ర నియోజకవర్గంతో పాటు మక్తల్ నియోజకవర్గ ప్రజల రాకపోకలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.
దేవరకద్ర నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పనిచేస్తున్న ఎమ్మెల్యే జియంఆర్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా.
దేవరకద్ర నియోజకవర్గం.

చిన్న శంకరంపేటలో స్మార్ట్ రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి--షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

చిన్న శంకరంపేట:

మెదక్ నియోజకవర్గంలోని చిన్న శంకరంపేట మండలంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులతో పాటు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన కుటుంబాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందే ప్రయోజనాలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రేషన్ కార్డు ప్రతి కుటుంబానికి ఆహార భద్రతతో పాటు వివిధ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు ఉపయోగపడే ముఖ్యమైన పత్రంగా ఆయన వివరించారు.అదేవిధంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాలకు వివాహ సమయంలో ఆర్థిక సహాయం అందిస్తూ వారికి అండగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా పేద కుటుంబాలు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు."ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం పనిచేస్తోంది. నియోజకవర్గంలో ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్తాం. పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని" ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు పేర్కొన్నారు.
పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలే ఆర్థిక భరోసా: ఎమ్మెల్యే రోహిత్ రావు
చిన్న శంకరంపేట మండలంలో జరిగిన కార్యక్రమంలో స్మార్ట్ రేషన్ కార్డులతో పాటు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అర్హులైన లబ్ధిదారులకు చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రజల సమస్యలను పరిష్కరించడం, అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను అందించడం

ప్రజాప్రతినిధిగా నా బాధ్యత. చిన్న శంకరంపేట మండల అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాను" అని తెలిపారు.కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులు పొందిన కుటుంబాలకు కూడా ప్రభుత్వం అందించే సంక్షేమ ప్రయోజనాలు సక్రమంగా అందేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ, అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారుడికి న్యాయం జరిగేలా కృషి చేయాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

ముఖ్యఅతిథిగా పాల్గొన్న 48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 21 (అన్వేషనేత్రం):

సూర్యాపేట పట్టణంలోని స్థానిక 48 వ వార్డు కూరగాయల మార్కెట్ (కిషన్ గంజ్) లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక 48 వ వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న ఈ సందర్భంగా వారు ప్రత్యేక పూజలో పాల్గొని మాట్లాడుతూ శ్రీ శ్రీ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలపండి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని తెలియజేశారు. అనంతరం అన్నదానం (అన్న ప్రసాద వితరణ) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాత, కూరగాయలు మార్కెట్ కమిటీ అధ్యక్షులు గుగులోతు కాలురామ్, బంగారమ్మ, సైదులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నాగరాజు, శివతేజ, కమల్, లలిత, అంజమ్మ, జానకమ్మ, కోటి, ఉపేందర్, వార్డు యువత తదితరులు పాల్గొన్నారు.

విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 21 (అన్వేషనేత్రం):

సూర్యాపేట పట్టణ ప్రజలందరిపై విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ సమీపంలో శ్రీ గణేష్ నవరాత్రోత్సవాలలో భాగంగా లయన్ వాడి యూత్ కొప్పుల కార్తిక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా

గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. గణేష్ నవరాత్రోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను నిర్వాహకులను వేణారెడ్డి అభినందించారు. ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఈ నవరాత్రులు పూర్తి చేసుకున్న తర్వాత గణేష్ నిమజ్జనం చేసే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గండూరి రమేష్, దేవయ్య, విగ్రహదాత దరోజు భాగ్యరాజు, మలోత్ రాజు, కొత్త మల్లి, పాల్వాయి రాము, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్, రాపర్తి నాగరాజు, చిత్తలూరి జానయ్య, బొల్లెం వెంకన్న, కోడి కిరణ్, నర్సింగ్ కిరణ్, పిల్లల నాగరాజు, రావుల రమేష్, బూర సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

24 వ వార్డు సీతారాంపురం లో అన్నదాన కార్యక్రమం

కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 21 (అన్వేషనేత్రం):

గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని స్థానిక కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్(విగ్రహ దాత) అన్నారు. సూర్యాపేట పట్టణంలోని 24 వ వార్డు సీతారాంపురంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం గణేష్ ని మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్న ప్రసాద వితరణ దాత తండు రాజు మానస తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తిభావంతో ఉండి నవరాత్రులు గణనాథుని సేవలో కొనసాగాలని ఆ గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరి కుటుంబాలపై ఉంచి ఎల్లప్పుడు అష్ట ఐశ్వర్యాలు కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మార్జున్, మధు, సీతారాంపురం యూత్ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పర్షణబోయిన సైదులు, సోమన అశోక్, తరుణ్, ప్రసాద్, కృష్ణ,నాగయ్య, అంజయ్య, ప్రసాద్, త్రినేత్ర తదితరులు పాల్గొన్నారు.

గణేష్ నిమజ్జనాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 21 (అన్వేషనేత్రం): బుధవారం గణేష్ నిమజ్జనాల కార్యక్రమాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దలచెరువు మినీ ట్యాంక్‌బండ్ వద్ద నిమజ్జన ప్రదేశాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహా, మున్సిపల్ చైర్మన్ లక్ష్మాధి , స్థానిక డిఎస్పీ, మున్సిపల్ కమిషనర్, స్థానిక కౌన్సిలర్లు, ఇతర శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా నిమజ్జన ఏర్పాట్లు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్, పారిశుద్ధ్యం, అగ్నిమాపక, విపత్తు నిర్వహణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. మున్సిపల్, ఇరిగేషన్, విద్యుత్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఫైర్, పోలీస్ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను అందరూ కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవ కమిటీలు, భక్తులు పోలీసులకు

సహకరించాలని కోరారు. ఉత్సవ కమిటీలు ముందస్తుగా నిమజ్జనానికి బయలుదేరి, వీలైనంత త్వరగా నిమజ్జనం పూర్తి చేసుకోవాలని సూచించారు. నిమజ్జనానికి వినియోగించే వాహనాలు పూర్తి కండిషన్‌లో ఉండాలని, వాహనాలపై పిల్లలను ఎక్కించరాదని స్పష్టం చేశారు. వృద్ధులు, మహిళలు నిమజ్జన ప్రదేశాలకు దూరంగా ఉండి భద్రతా సిబ్బందికి సహకరించాలని కోరారు. జిల్లా ఎస్పీ నరసింహా మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాల కోసం జిల్లాలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. నిమజ్జన ప్రదేశంలో క్రేన్లు, గజ ఈతగాల్లను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. అన్ని కోణాల్లో భద్రతా చర్యలు చేపట్టి పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తామని తెలిపారు. యువత, ఉత్సవ కమిటీలు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.

మున్సిపల్ చైర్మన్ నివేదిత లక్ష్యాది మాట్లాడుతూ నిమజ్జన ప్రదేశంలో నీరు కలుషితం కాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చెత్తను ఎప్పటికప్పుడు తరలించేందుకు ప్రత్యేక వాహనాలను అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. మున్సిపల్ సిబ్బందితో నిరంతరం పారిశుద్ధ్య పనులు చేపట్టి నిమజ్జన ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని తెలిపారు.

గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా,ఆర్ డి ఓ వేణు మాధవ రావు, స్థానిక డిఎస్పి ప్రసన్నకుమార్, పట్టణ, రూరల్ ఇన్స్పెక్టర్లు వెంకటయ్య రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి, ఫైర్ ఎస్ఐ జానయ్య, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు అనంతల కృపాకర్ సభ్యులు రంగరాజు రుక్మారావు చల్ల మల్ల నరసింహ గండూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు మొత్తం 98

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ :21 (అన్వేషనేత్రం): ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి సోమవారం జరుగు ప్రజావాణి కి జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మరియు మండల స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ

చూపాలని తెలిపారు. ప్రతి అధికారి తమ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని లేనియెడల వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని, . ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మండల స్థాయి సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు.సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి, రెవిన్యూ కి సంబందించి 56 దరఖాస్తులు, డిపిఓ 4, డిడబ్ల్యు ఓ 7, మునిసిపల్ 4, ఆర్ డి ఓ లు 6, మిగిలిన 21 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 98 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు.

అనంతరం కోదాడ జాబ్ మేళాలో పనిచేసిన అదనపు కలెక్టర్, డిఆర్ఓ, సిఈఓ జడ్పి జిఎం ఇండస్ట్రీస్, డిపిఓ, డిపిఆర్ఓ, డిఐఈఓ, ఫైర్, ట్రాన్స్పోర్ట్, మున్సిపల్ కమిషనర్, ఆర్డీవోలు సంబంధిత శాఖల అధికారులను, సిబ్బంది ని అభినందనలు తెలిపిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, డిఎంహెచ్వో వెంకటరమణ, డిఏఓ శ్రీధర్ రెడ్డి, డిఎస్ఓ మోహన్ బాబు, డిడబ్ల్యుఓ నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి , జిల్లా అధికారులు తదితరులు హాజరైనారు

సూర్యాపేట ను కరువు జిల్లాగా ప్రకటించాలి

గోదావరి జలాల ద్వారా సాగు, త్రాగునీరు ఇవ్వాలి

గ్రామీణ పేదల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య

ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి సుంకరి రమేష్ బాబు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 21 (అన్వేషనేత్రం): జిల్లావ్యాప్తంగా ఎల్ నినో ప్రభావంతో తీవ్ర వర్షాభావం దృష్ట్యా పంటలు ఎండిపోయి రైతన్నలు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ప్రభుత్వం వెంటనే సూర్యాపేట ను కరువు జిల్లాగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొనకంచి వీరభద్రయ్య, ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి సుంకరి రమేష్ బాబు, నాయకులు వై, సురేందర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈఏడాది సకాలంలో వర్షాలు కురవక పత్తి, కంది, వరి పొలాలు,ఇతర పంటలు వెండిపోతున్నాయని భూగర్భ జలాల అడుగంటుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లంపల్లి, మిడ్ మానేరు ప్రాజెక్టు ద్వారా ఇటీవల వచ్చిన వర్షాలకు వరద నీరు వచ్చిన కనీసం , కోదాడ తుంగతుర్తి, సూర్యాపేట, నియోజకవర్గాలకు గోదావరి జలాలు ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో చెరువులు నింపడం లేదని ఇవ్వడంలేదని తెలిపారు. గత ఏడాది నుంచి నీటిపారుదల శాఖ

అధికారులకు, జిల్లా యంత్రాంగానికి ఎస్సారెస్పీ నీళ్లు ఇవ్వాలని అనేక పర్యాయాలు ఆందోళనలు వినతి పత్రాలు అందజేసిన ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని వారు ఆరోపించారు. మోతే మండలం నామవరం చెరువును రిజర్వాయర్ చేస్తే మునగాల, నడిగూడెం, మోతే, చివ్వెంల, మండలాలకు సాగు, త్రాగునీరు కుఇబ్బంది ఉండదని ప్రభుత్వం ఆలోచన చేయాలని సూచించారు. గతంలో అధికారులు, ప్రభుత్వం దృష్టికి ఇదే విషయాన్ని తీసుకెళ్లామని గుర్తు చేశారు. ఎల్ నినో ప్రభావం ఉంటుందని పూర్తిస్థాయిలో రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించలేదని అన్నారు. జాతీయ రహదారికి సమాంతరంగా శంషాబాద్,హైదరాబాద్, చౌటుప్పల్, చిట్యాల, సూర్యాపేట, విజయవాడ, అమరావతిలా మీదుగా బుల్లెట్ ట్రైన్ సదుపాయాన్ని కల్పించాలని అలైన్మెంట్ను యధావిధిగా ఉంచాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సౌకర్యం ఉంటే సూర్యాపేట ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. రెండు లక్షల లోపు బ్యాంకులో తీసుకున్న రైతుల రుణాలను కూడా మాఫీ చేయాలని వారు కోరారు. సూర్యాపేట ను కరువు జిల్లాగా ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రకటించాలని లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా గ్రామీణ పేదల సంఘం, ఓపిడిఆర్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఓపిడిఆర్ నాయకులు మాజీ ఎంపిటిసి కోడిబండ్లయ్య, అనంతుల యల్లయ్య, ఎడ్ల వెంకన్న, వీరబోయిన వెంకన్న, శిగ రవి, పాలకూరి ఎల్లయ్య, తండు కృష్ణ, మండవ శ్రీను, వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న

లాంగర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న కౌన్సిలర్ కోడి శిరీష శివ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్: 21 (అన్వేషనేత్రం):

అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని 25వ వార్డ్ కౌన్సిలర్ కోడి శిరీష శివ అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో 14వ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాతలు ఇంజమూరి సత్యనారాయణ లక్ష్మి ముత్యాలమ్మ బజారులో గణేష్ మండపం వద్ద ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నం పరబ్రహ్మ స్వరూపమని గణేష్ ని ఆశీస్సులతో ప్రతి ఒక్కరికి అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు వెంకటేష్ సాయి చరణ్ కుమార్ జయంత్ ధనుష్ గిరిప్రసాద్ ప్రశాంత్ జగన్ యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

మూడు తరాల ఉద్యమకారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ, అనేక ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలకంగా పాల్గొన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే పరమావధిగా భావించి, తన జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేశారు.

తన జీవితకాలమంతా ప్రజల హక్కులు, సంక్షేమం కోసం పరితపించిన బాపూజీ సేవలు చిరస్మరణీయం.

ఆయన వర్ధంతి సందర్భంగా ఘనంగా స్మరించుకుంటూ నివాళులు అర్పిస్తున్నాం.



అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయిలో రాణించాలి- మేయర్ మూడ్ గణేష్.

పాల్వంచ అన్వేషనేత్రం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ ఆకాంక్షించారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించిన జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ ఎంపిక పోటీలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఒలింపిక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బాలురతో పాటు బాలికలు కూడా అధిక సంఖ్యలో అథ్లెటిక్స్‌లో పాల్గొని పతకాలు సాధించాలని సూచించారు. జిల్లా నలుమూలల నుంచి సుమారు 300 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు వరుసగా రాష్ట్ర ఛాంపియన్లుగా నిలుస్తుండటం గర్వకారణమన్నారు. అదే స్ఫూర్తితో రాబోయే రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరిచి జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని కోరారు. సబ్‌జూనియర్ స్థాయి నుంచే ఉత్తమ శిక్షణ, కఠోర శ్రమ, ఏకాగ్రతతో అథ్లెటిక్స్‌లో సాధన చేస్తే భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహీధర్ మాట్లాడుతూ జిల్లా ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈ నెల 26న హన్మకొండలో నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు పంపనున్నట్లు తెలిపారు.

అథ్లెటిక్స్ కోచ్ డి. మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో కోచ్‌లు ఎం. నాగరాజు, పి. నాగేందర్, జె. గిరి ప్రసాద్, ఎస్‌కె. రియాజ్ పాషా, కిన్నెరసాని ప్రసాద్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ అసిస్టెంట్ స్పోర్ట్స్ ఆఫీసర్ వెంకట్ నారాయణ, జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు మంజులాల్ తదితరులు పాల్గొన్నారు.

-మూడు నెలలుగా వేతనాలు అందక గెస్ట్ లెక్చరర్ల అవస్థలు

-రాష్ట్రవ్యాప్తంగా 1,940 మంది అతిథి అధ్యాపకుల ఎదురుచూపులు

-తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్

పాల్వంచ అన్వేషనేత్రం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్లు గత మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వ డిగ్రీ గెస్ట్ లెక్చరర్స్ తరఫున డా. పవన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత విద్యాభివృద్ధికి తమ వంతు సేవలందిస్తూ, ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం, మణుగూరు, పాల్వంచ, ఇల్లందు, కొత్తగూడెం, అశ్వారావుపేట తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్లు విధులు నిర్వహిస్తున్నారు. జిల్లాలో సుమారు 65 మంది అతిథి అధ్యాపకులు విద్యార్థులకు బోధనా సేవలు అందిస్తున్నప్పటికీ, గత జూన్ నెల నుంచి సెప్టెంబర్ వరకు వేతనాలు అందక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితి మరింత విస్తృతంగా ఉందని డా. పవన్ కుమార్ పేర్కొన్నారు. తెలంగాణలోని 152 ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో సుమారు 1,940 మంది గెస్ట్ లెక్చరర్లు పనిచేస్తున్నారని, వీరంతా తమకు రావాల్సిన వేతనాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. నెలనెలా వేతనాలపై ఆధారపడి జీవించే అతిథి అధ్యాపకులకు వరుసగా మూడు నెలలపాటు జీతాలు అందకపోవడంతో కుటుంబ నిర్వహణ, పిల్లల విద్య, ఇంటి అద్దెలు, నిత్యావసర ఖర్చులు వంటి అనేక ఆర్థిక బాధ్యతలను నిర్వహించడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

-ఉన్నత విద్యకు కీలక సేవలు

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్లు కేవలం తాత్కాలిక బోధనా సిబ్బందిగా కాకుండా విద్యార్థుల విద్యాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతో పాటు పోటీ పరీక్షలు, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించడంలో అతిథి అధ్యాపకులు సేవలందిస్తున్నారని తెలిపారు. అనేక ప్రభుత్వ

డిగ్రీ కళాశాలల్లో రెగ్యులర్ అధ్యాపకుల కొరత ఉన్న పరిస్థితుల్లో గెస్ట్ లెక్చరర్లు విద్యాబోధనలో కీలకమైన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని అన్నారు. విద్యార్థుల విద్యా సంవత్సరం ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగేందుకు వారు తమ విధులను బాధ్యతగా నిర్వహిస్తున్నప్పటికీ, వారి వేతనాల విషయంలో మాత్రం జాప్యం జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. వేతనాలు వెంటనే విడుదల చేయాలి ప్రభుత్వ డిగ్రీ గెస్ట్ లెక్చరర్లకు గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే మంజూరు చేసి చెల్లించాలని డా. పవన్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. వేతనాల కోసం అతిథి అధ్యాపకులు నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి లేకుండా ప్రతి నెలా సకాలంలో జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలకంగా పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల సమస్యలను ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ప్రతి నెలా సకాలంలో వేతనాలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు బోధిస్తున్న గెస్ట్ లెక్చరర్ల వేతనాల విషయంలో కూడా అదే విధమైన ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

-ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి.

వేతనాల సమస్యతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో సంవత్సరాలుగా సేవలందిస్తున్న గెస్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని డా. పవన్ కుమార్ కోరారు. ప్రతి విద్యా సంవత్సరం తమ నియామకంపై అనిశ్చితి నెలకొనకుండా, వారి అనుభవం, సేవలను గుర్తించి తగిన విధంగా ఉద్యోగ భద్రత కల్పించే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో నిరంతరం సేవలందిస్తున్న అతిథి అధ్యాపకుల కుటుంబాల భవిష్యత్తు కూడా ప్రభుత్వం దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు. వేతనాల చెల్లింపులో జాప్యం కారణంగా అధ్యాపకుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించాలని కోరారు.

ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు గ్రామీణ, గిరిజన ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడంలో గెస్ట్ లెక్చరర్ల సేవలు ఎంతో ముఖ్యమైనవని డా. పవన్ కుమార్ పేర్కొన్నారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ వేతనాలను విడుదల చేయడంతో పాటు గెస్ట్ లెక్చరర్లకు ఉద్యోగ భద్రత కల్పించే దిశగా చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ డిగ్రీ గెస్ట్ లెక్చరర్ల సమస్యను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించి, గత మూడు నెలల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని, భవిష్యత్తులో వేతనాలు ప్రతి నెలా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని డా. పవన్ కుమార్ కోరారు.

గురుకుల టెండర్ల అక్రమాలపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఫిర్యాదు

పాల్వంచ అన్వేషనేత్రం:

గురుకుల విద్యాసంస్థలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియలో అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలు జరుగుతున్నాయంటూ స్వేరోస్ ప్రతినిధులు సోమవారం ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చైర్మన్‌ను కలిసిన స్వేరోస్ ప్రతినిధులు టెండర్ల ప్రక్రియపై పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గురుకుల విద్యాసంస్థలకు అవసరమైన వివిధ వస్తువులు, సేవలకు సంబంధించిన టెండర్ల కేటాయింపులో నిబంధనలు, పారదర్శకత పాటించడం లేదని వారు ఆరోపించారు. టెండర్ల ప్రక్రియలో అర్హత కలిగిన సంస్థలకు సమాన అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియను నిర్వహించాలని కోరారు. టెండర్లలో చోటుచేసుకున్నట్లు ఆరోపిస్తున్న అక్రమాలు, నిబంధనల ఉల్లంఘనలపై సమగ్ర విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గురుకుల విద్యాసంస్థలు ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర వర్గాలకు చెందిన విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పిస్తున్న నేపథ్యంలో, వాటి నిర్వహణలో నాణ్యత, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని స్వేరోస్ ప్రతినిధులు పేర్కొన్నారు. టెండర్లలో అక్రమాలు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులైన అధికారులపై, సంబంధిత వ్యక్తులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే భవిష్యత్తులో గురుకుల టెండర్ల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శక విధానాన్ని అమలు చేయాలని, టెండర్లకు సంబంధించిన వివరాలను స్పష్టంగా వెల్లడించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదును స్వీకరించిన ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు కేసరి రవిందర్, ఉపాధ్యక్షుడు వానపాకుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

శాలిగౌరారం సెప్టెంబర్ 21(అన్వేషనేత్రం):-

శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుండి గౌరవ పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం లబ్ధిదారులు రావుల వినయ్ కుమార్ 18,000/- రూపాయలు , మాదగోని సైదమ్మ కి 14,000/-రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతి మంగమ్మడవెంకన్న, మాజీ యంపిటీసి మాదగోని కవితడరామలింగయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరుమాండ్ల నరేష్, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు జోలం మహేష్ యాదవ్, మాదగోని దామోదర్ వార్డు సభ్యులు గుండ్లపల్లి వెంకన్న, నాయకులు మాదగోని శంభయ్య, గుండ్లపల్లి వెంకన్న, గుండ్లపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ పట్టణం దేవరకొండ రోడ్డులో నూతన లస్సీ కేంద్రం

1986 నుంచి రుచుల ప్రస్థానం.. మేయర్ బుర్రి చైతన్య--శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం

నల్లగొండ, సెప్టెంబర్ 21 (అన్వేషనేత్రం ప్రతినిధి): నల్లగొండ పట్టణంలోని దేవరకొండ రోడ్డులో నూతన లస్సీ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. 1986 నుంచి రుచికరమైన పానీయాలు, మధురమైన అనుభూతులకు చిరునామాగా నిలిచిన లస్సీ సంస్థ ఆధ్వర్యంలో ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. లస్సీ షాప్ వ్యవస్థాపకులు ఎర్రబోతు అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి నల్లగొండ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య--శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయి జ్యోతి ప్రజ్వలన చేసి లస్సీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. వినియోగదారులకు చల్లటి లస్సీతో పాటు వివిధ రకాల ఐస్‌క్రీమ్‌లు, రుచికరమైన బటర్‌మిల్క్ వంటి ఆరోగ్యకరమైన పానీయాలను అందించేందుకు ఏర్పాట్లు చేయడం అభినందనీయమన్నారు. లస్సీ షాప్ వ్యవస్థాపకులు ఎర్రబోతు అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. చాక్లెట్, వెనిల్లా, స్ట్రాబెర్రీ తదితర రుచులతో పాటు ఆకర్షణీయమైన అలంకరణలు, తీపి పదార్థాల మేళవింపుతో ఐస్‌క్రీమ్ ప్రియులను ఆకట్టుకునేలా కేంద్రాన్ని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో రుచులను ఆస్వాదించేలా ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. 1986 నుంచి కొనసాగుతున్న రుచుల ప్రస్థానాన్ని మరింత విస్తరించే దిశగా ఈ నూతన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, 8వ డివిజన్ కార్పొరేటర్ వజ్జ సంతోషిని రమేష్, కార్పొరేటర్ అల్లి సుభాష్ చంద్రబోస్, లయన్స్ క్లబ్ గవర్నర్ సంతోష్ కోడె, పట్టణ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, ఎర్రబోతు అశోక్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, గట్టుపల్లి రవీందర్‌రెడ్డి, 9వ వార్డు అధ్యక్షుడు పిల్లి రమేష్, 5వ డివిజన్ కార్పొరేటర్ పున్న గణేష్‌తో పాటు బంధువులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆకలితో ఉన్నవారి కడుపు నింపడమే గొప్ప సేవ: కార్పొరేటర్ బత్తుల మధుచంద్

పాల్వంచ అన్వేషనేత్రం: విఘ్నేశ్వరుని ఆశీస్సులతో పంచిన ప్రతి ముద్దా ఆకలితో ఉన్నవారికి దైవ ప్రసాదమేనని బీఆర్ఎస్ జిల్లా నాయకులు, పాల్వంచ 38వ డివిజన్ కార్పొరేటర్ బత్తుల మధుచంద్ అన్నారు. పాల్వంచ పట్టణంలోని ఆదర్శనగర్, గట్టాయిగూడెం ప్రాంతంలో ఏర్పాటు చేసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ బత్తుల మధుచంద్--

దివ్య దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. జీజీఎం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 800 మందికి పైగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మధుచంద్ మాట్లాడుతూ అన్నదానం అన్ని దానాల్లోకెల్లా గొప్పదని, ఆకలితో ఉన్నవారి కడుపు నింపడం కంటే గొప్ప సేవ మరొకటి లేదని పేర్కొన్నారు. వినాయక చవితి వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జీజీఎం యూత్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ యువత మరిన్ని సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై సమాజ సేవలో ముందుండాలని ఆకాంక్షించారు.



భక్తిభావంతో అన్నదానం.. సేవాస్ఫూర్తితో ముందడుగు.. బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్లగొండ, సెప్టెంబర్ 21(అన్వేషనేత్రం ప్రతినిధి):

నల్లగొండ పట్టణంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న శ్రీవేంకటేశ్వర కాలనీ ఫేజ్--3లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు గణపతి అష్టదళ హోమం, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. అన్నదాన కార్యక్రమానికి నల్లగొండ కార్పొరేషన్ తొలి మేయర్ బుర్రి చైతన్య- శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలను వడ్డించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో కాలనీవాసులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐకమత్యాన్ని చాటుకున్నారని తెలిపారు. అన్నదానాన్ని మహాదానంగా భావించే సంప్రదాయంలో భాగంగా భక్తులకు భోజన వసతి కల్పించిన ఉత్సవ నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఎదుల్ల శ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దోనాల నాగార్జునరెడ్డి, ఎదుల్ల మధుసూదన్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు దేప వినోద్‌రెడ్డి, రేగటి మహేందర్‌రెడ్డి, బాధిని వెంకటేశ్వర్లు, ఉయ్యాల శంకరయ్య, లింగారెడ్డి, కాలం వెంకటరెడ్డి, రచమళ్ల అశోక్, గార్లపాటి అశ్విన్ తదితరులు పాల్గొన్నారు. కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

RNI.No. TELTEL/2010/32434

అన్వేషనేత్రం

ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

ఆట

చెన్నై యాజమాన్యం క్లారిటీతో తెరపడిన ఉత్కంఠ

చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీలో ధోనీ వాటాలు కోరారనే ప్రచారం క్రీడా వర్గాల్లో పెద్ద ఎత్తున కలకలం రేపింది. ఈ ఊహాగానాలపై సీఎస్కే యాజమాన్యం అధికారికంగా స్పందిస్తూ స్పష్టత ఇచ్చింది. అదే సమయంలో కొత్త కోచ్ ఎంపిక, రాబోయే ఐపీఎల్ వ్యూహాలపై కూడా కీలక సమాచారం వెలువడింది. చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీలో వాటాలను కొనుగోలు చేయడానికి ధోనీ ఆసక్తి చూపించారని, అయితే ఆయన పెట్టిన షరతులకు యాజమాన్యం అంగీకరించలేదని కొన్ని వార్తలు హల్‌చల్ చేశాయి. ఈ ప్రచారంపై సీఎస్కే పెద్ద అధికారి ఒకరు తీవ్రంగా స్పందించారు. ధోనీ నుంచి అలాంటి ప్రతిపాదన ఏది తమ వద్దకు రాలేదని, ఆయనతో దీనిపై ఎలాంటి చర్చలు జరగలేదని స్పష్టం చేశారు. ఎన్ శ్రీనివాసన్‌తో ఆయన వ్యక్తిగతంగా మాట్లాడారో లేదో తమకు తెలియదని వివరించారు. గతంలో సీఎస్కే షేర్లు ప్రైవేట్ విక్రయానికి అందుబాటులో ఉన్న సమయంలో ధోనీ కొన్ని షేర్లను కొనుగోలు చేసిన మాట నిజమేనని ఫ్రాంచైజీ వర్గాలు వెల్లడించాయి. ఈ షేర్లు బహిరంగ మార్కెట్లో విక్రయించబడవు కాబట్టి ప్రైవేట్‌గానే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ధోనీ వద్ద లక్షకు పైగా షేర్లు ఉన్నప్పటికీ, మొత్తం ఫ్రాంచైజీ వాటాతో పోలిస్తే అది చాలా చిన్న భాగం మాత్రమే. ప్రస్తుతం శ్రీనివాసన్ కుటుంబం వద్దే 55 శాతానికి పైగా ప్రైవేట్ వాటాలు భద్రంగా ఉన్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ధోనీ సెప్టెంబర్ 22 నాటికి భారత్‌కు తిరిగి రానున్నారు. ఆయన స్వదేశానికి చేరుకున్న వెంటనే ఐపీఎల్ 2027 వేలానికి సంబంధించి, అలాగే ఆటగాళ్ల ట్రేడింగ్, బదిలీలపై సీఎస్కే యాజమాన్యం ఒక కీలక సమావేశం నిర్వహించనుంది. ప్రధానంగా సీఎస్కే కొత్త హెడ్ కోచ్ ఎంపికలో ధోనీ పాత్ర అత్యంత కీలకం కానుంది. ఒక విదేశీ దిగ్గజ ఆటగాడిని కోచ్‌గా నియమించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అభిమానుల్లో ఎన్నో సందేహాలు ఉన్నప్పటికీ ధోనీ, సీఎస్కే బంధం ఎప్పటిలాగే బలంగా ఉంది. సెప్టెంబర్ చివరి వారంలో జరగబోయే సీఎస్కే సమావేశం తర్వాత కొత్త కోచ్ ఎవరనే దానిపై పూర్తి స్పష్టత రానుంది.



309 ఇన్నింగ్స్‌ల్లో 69వ అర్ధశతకం

రెడ్ బాల్ క్రికెట్‌లో ఇంగ్లాండ్ రన్‌మెషీన్ జో రూట్ తన సూపర్ ఫామ్ కొనసాగిస్తూ సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్టు క్రికెట్ చరిత్రలోనే అత్యధిక అర్ధశతకాలు సాధించిన బ్యాటర్‌గా టీమిండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ వరల్డ్ రికార్డును రూట్ బద్దలు కొట్టాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ బాదడం ద్వారా రూట్ తన కెరీర్‌లో 69వ టెస్టు ఫిఫ్టీని నమోదు చేసుకున్నాడు. సచిన్ టెండూల్కర్ 329 ఇన్నింగ్స్‌ల్లో 68 ఫిఫ్టీలు సాధించగా, రూట్ కేవలం 309 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మార్కును దాటేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో జో రూట్ మరో భారీ మైలురాయిని చేరుకున్నాడు. ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో 1000 ప్లస్ టెస్టు పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా చరిత్ర పుటలకెక్కాడు. ఒకే వేదికపై నిలకడగా పరుగులు రాబడుతూ ప్రత్యర్థి బౌలర్లకు సింహస్వప్నంగా మారిన రూట్, ఈ మైదానంలో ఇంగ్లాండ్‌కు అనేక చారిత్రాత్మక విజయాలను అందించడంలో కీలక పాత్ర పోషించాడు. నాలుగు వేర్వేరు క్రికెట్ వేదికల్లో 1000 కంటే ఎక్కువ టెస్టు పరుగులు సాధించిన ప్రపంచంలోనే మూడో క్రికెటర్‌గా జో రూట్ నిలిచాడు. గతంలో లార్డ్స్ (2203 రన్స్), మాంచెస్టర్ (1128 రన్స్), ది ఓవల్ (1050 రన్స్) మైదానాల్లో వెయ్యికి పైగా పరుగులు చేసిన రూట్, ఇప్పుడు ఎడ్జ్‌బాస్టన్ (1000o రన్స్)ను కూడా ఆ జాబితాలో చేర్చాడు. క్రికెట్ చరిత్రలో దక్షిణాఫ్రికా దిగ్గజం జాక్వెస్ కల్లిస్, ఆస్ట్రేలియా గ్రేట్ రికీ పాంటింగ్ మాత్రమే ఈ ఘనత సాధించగా, ఇప్పుడు రూట్ వారి సరసన నిలిచాడు.కాగా పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టులో ఇంగ్లాండ్.. 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. దీంతో మూడు టెస్టుల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఇక ఇంగ్లాండ్, పాకిస్థాన్ టెస్ట్ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఇంగ్లాండ్‌కు చెందిన ఓలీ రాబిన్సన్, పాక్ పేసర్ మహమ్మద్ అబ్బాస్ నిలిచారు.

RNI.No. TELTEL/2010/32434

అన్వేషనేత్రం

ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

సినిమా

CINEMA

డిసి చిత్రంపై అల్లు అర్జున్ ప్రశంసలు

తమిళ చిత్ర పరిశ్రమలో సంచలనం సృష్టిస్తున్న 'డీసీ' చిత్రంపై టాలీవుడ్ ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రశంసలు కురిపించారు. ఇప్పటికే రూ.85 కోట్ల వసూళ్లను సాధించి, రూ.100 కోట్ల క్లబ్ దిశగా దూసుకెళ్తున్న ఈ సినిమాపై ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. 'ఈ సినిమా ఒక అద్భుతమైన తమిళ క్లాసిక్ అని, సినిమాను ప్రేమించే ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా చూడాల్సిన చిత్రమని ఆయన కొనియాడారు. ఈ చిత్రాన్ని అర్థం చేసుకోగలిగే వారికి ఇది ఒక కవితలా ఉంటుందని' బన్నీ అభివర్ణించారు. ఇక దర్శకుడు అరుణ్ మాథేశ్వరన్ మేకింగ్ స్టైల్‌కు తాను ఫిదా అయ్యానని తెలుపుతూ, చిత్ర బృందం మొత్తానికి ఆయన అభినందనలు తెలియజేశారు. ముఖ్యంగా ఈ సినిమాకు ప్రాణం పోసిన సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ పనితీరును అబ్సల్యూట్ మాస్టర్ బూస్టర్‌గా బన్నీ అభివర్ణించారు. సాంకేతికంగా కూడా ఈ చిత్రం అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కిందని ఆయన పేర్కొన్నారు. నటీనటుల విషయానికి వస్తే, వామికా గబ్బి నటన అద్భుతమని మెచ్చుకుంటూనే, ప్రధాన పాత్రలో హీరోగా నటించిన దర్శకుడు లోకేష్ కనగరాజ్ నటనను కూడా ప్రత్యేకంగా ప్రశంసించారు. తన మిత్రుడు లోకేష్ కనగరాజ్ తనకు ఎల్లప్పుడూ ఒక గొప్ప మద్దతుగా ఉంటారని అల్లు అర్జున్ సంతోషం వ్యక్తం చేశారు. విడుదలైన కొద్ది కాలంలోనే బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబడుతూ, సినీ వర్గాల్లో 'డీసీ' మూవీ హాట్ టాపిక్‌గా మారింది.

టాక్సిక్‌ను సక్సెస్ ఫుల్‌గా తీసి చూపా

'టాక్సిక్' ప్రారంభించినప్పుడు చాలా మంది 'నీ వల్ల కాదు' అన్నారని అలాంటివాళ్లకు చిత్రం పూర్తి చేసి తన సత్తా చూపించానని దర్శకురాలు గీతూ మోహన్ దాస్ ఎమోషనల్ అయ్యారు. ఆమె దర్శకత్వంలో యశ్ హీరోగా తెరకెక్కిన 'టాక్సిక్' ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. ఆ ఈవెంట్‌లో దర్శకురాలు మాట్లాడుతూ.. ఈ సినిమా మొదలు పెట్టినప్పుడు చాలా మంది తనను ఎన్నో మాటలు అన్నారని గుర్తుచేసుకున్నారు. తనపై నమ్మకం ఉంచి.. ఈ సినిమాను అంగీకరించినందుకు యశ్‌కు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు.-

సంక్రాతి బరిలో మెగా 158 మూవీ

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం మెగా158 నుంచి సినీ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రాన్ని సంక్రాంతి 2027 కానుకగా థియేటర్లలోకి తీసుకురావడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. అనుకున్న ప్లాన్ ప్రకారం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే దాదాపు 40 రోజుల చిత్రీకరణ విజయవంతంగా పూర్తయింది. సినిమాకు సంబంధించి ఫస్ట్ హాఫ్ ఎడిటింగ్ దాదాపు పూర్తయి లాక్ అయినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన తాజా షెడ్యూల్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ బ్జడెట్‌తో ఈ విజువల్ స్పెక్టాకిల్‌ను నిర్మిస్తోంది.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434